వికీపీడియా
స్వేచ్ఛా విజ్ఞాన సర్వస్వము

# వికీపీడియాలో బొమ్మలు చేర్చుట

## వికీమీడియా కామన్స్ తోడ్పాటుకు అవసరమయ్యే చేపుస్తకం

వికీమీడియా ఫౌండేషన్ ,

సెంటర్ ఫర్ ఇంటర్నెట్ అండ్ సొసైటీ , బెంగుళూరు

దాదాపు రెండు కోట్ల ఎనభై లక్షల బొమ్మలు, ఆడియోలు, వీడియోలు కలిగిన వికీమీడియా కామాన్స్ అంతర్జాలంలో అందుబాటులో ఉన్న అతిపెద్ద మీడియా నిధి. వేలాది ఔత్సాహికుల ద్వారా పంచబడిన బొమ్మలు, ఆడియోలు, వీడియోలను ఒకేచోట చేర్చిన కామన్స్ వలన లాభాపేక్షలేని వికీమీడియా ఫౌండేషన్ నడిపే వికీపీడియా ఇంకా అనేక స్వేచ్ఛా విజ్ఞాన ప్రాజెక్టుల్లో వాడతాము.

కామన్స్ లో లభించే అన్ని దస్త్రాలు "స్వేచ్ఛా లైసెన్స్" కి అనుగుణంగా లభ్యం. అంటే వాటిని ఎవరైనా ఏ పని కోసమైనా స్వేచ్ఛగా వాడుకోవచ్చు, అయితే కొన్ని నిబంధనలని అనుసరించి - విధిగా దస్త్ర యజమాని పేరుని పేర్కొనడం, తిరిగి మళ్ళీ అదే స్వేచ్ఛా లైసెన్స్ తో పంపిణీ చేయడం.

## వికీమీడియా కామన్స్ కు నేనెందుకు తోడ్పడాలి?

ఎక్కడైతే ప్రతి మనిషికీ సమస్త మానవ విజ్ఞానం స్వేచ్ఛగా అందుబాటులో ఉంటుందో అలాంటి లోకాన్ని ఊహించండి. ఆ లోకంలో మీ దస్త్రాలూ చేర్చొచ్చు. మీరు మీ బొమ్మలు లేదా దస్త్రాలను కామన్స్ లో చేర్చి తద్వారా వికీపీడియాలోని వ్యాసాల నాణ్యతను పెంచితే ప్రపంచం మొత్తం మీ తోడ్పాటు ద్వారా లాభపడుతుంది, వేలల్లో జనాలు మీ బొమ్మలను చూస్తారు. అంతే కాక ఎన్నో విద్యాసంస్థల జాలస్థలాలు, వార్తా వాహికలు, ఎందరో బ్లాగరులు, కళాకారులు, చిత్రకారులు, సినిమావాళ్ళు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరెందరో, మీరు తోడ్పాటు చేస్తున్న ఈ బృహద్ దస్త్ర నిధిని, వాడుకునే వీలవుతుంది.





Neophron percnopterus - 01 / Kadellar / CC BY-SA 3.0

**commons.wikimedia.org**

కామన్స్ లో నా బొమ్మలను చేర్చవచ్చా? నా కెమెరా తో తీసిన బొమ్మలకు అంత విలువుందా అని అనుకుంటున్నారా? Commons:Help Desk అని వెతుకుపెట్టెలో వెతికి మరింత సమాచారం తెలుసుకోవచ్చు.
కామన్స్ లోని వికీ సముదాయ సభ్యులు మీరు చేర్చే దస్త్రాలను పరిశీలించి, వాటిని సరియైన వర్గంలో ఉంచి, అనుమతి లేని బొమ్మలను తీసివేస్తారు. అలానే మీ సమస్యలను పరిష్కరిస్తారు.

# కామన్స్ కి తోడ్పాటు

మీరు కామన్స్ లో ఒక దస్త్రం చేర్చిన మరుక్షణమే ఆ దస్త్రం స్వేచ్ఛా లైసెన్స్ పరిధిలోకి వస్తుంది. అంటే మీరు ఎవరికైనా ఆ దస్త్రాన్ని వాడుకుని, నకలు తీసుకుని, మార్చి, అమ్ముకునే అనుమతిని ముందస్తుగా ఇస్తున్నారు (వారు లైసెన్స్ నిబంధనలను పాటించినంత వరకు)



## కామన్స్ లో ఏం చేర్చవచ్చు?




మీరు మీ అంతట మీరుగా కూర్చిన దస్త్రాలను చేర్చవచ్చు. అనగా మీరు తీసిన కింద చెప్పిన వస్తువుల బొమ్మలు లేదా వీడియోలు :

- ప్రాకృతిక ప్రదేశాలు, జంతువులు, చెట్లు, పక్షులు
- జగమెరిగిన వ్యక్తుల ఫోటోలు లేదా పబ్లిక్ ప్రదేశాల్లో తీసిన ఫోటోలు.(ప్రాంతీయ చట్టాలననుసరించి)
- ఉపయోగపడే కళాత్మకత లేని వస్తువులు

వాస్తవ గ్రాఫులు, పటాలు, బొమ్మలు, ఆడియో కూడా చేర్చవచ్చు


## ఏం ఏం చేర్చకూడదు?





కామన్స్ లో ఇతరులు రూపొందించిన లేదా ఇతరుల రచనలకు తీసిన బొమ్మలు, వీడియోలు మొ॥ వారు స్వేచ్ఛా లైసెన్స్ లో విడుదల చేయకుండా ఎక్కించరాదు. అప్రమేయంగా మీరు వేరే వారి రచనలను కామన్స్ కు ఎక్కించరాదు.

ఉదాహరణకు :

* లోగోలు, సీడీ డీవీడీ కవర్లు
* వాణిజ్య ప్రకటనల బొమ్మలు
* టీవీ కార్యక్రమాల, సినిమాల సాఫ్టువేర్ల తెరపట్టులు (స్క్రీన్ షాట్లు)
* టీవీ, కామిక్స్ లేదా సినిమా పాత్రల రేఖా చిత్రాలు/బొమ్మలు
* అంతర్జాలంలో దొరికే చాలా చిత్రాలు





## అయితే కొన్ని వెసులుబాటులు:

- ఒకవేళ హక్కుదారు తన దస్త్రాలని ఇతరులు వాడుకుని, మార్చుకుని, నకలు తీసి, అమ్ముకునే అనుమతులు ఇస్తే, అంటే స్వేచ్ఛా లైసెన్స్ ద్వారా విడుదల చేస్తే (తప్పనిసరిగా మీరా దస్త్రాలని ఎక్కిస్తే ఎక్కడనుండి పొందారో లైసెన్స్ వివరాలతో సహా తెలపాలి)
- ఇతరుల రచనలు సార్వజనీనమైతే (భారతదేశంలో రచయిత చనిపోయి అరవై ఏళ్ళకి, లేదా ప్రచురణయి 60 ఏళ్ళయితే.)
- మీరు తీసిన సర్వజన ప్రదేశాల, పాత బొమ్మల, విగ్రహాల, కట్టడాల, కళాకృతుల ఫోటోలు (ఉదాహరణకి చార్మినార్ లేదా ప్రకాశం బ్యారేజ్ కు తీసిన ఫోటోలు)

# దస్త్రాలను ఎక్కించే విధానం

కామన్స్ కి తోడ్పడాలంటే కచ్చితంగా వాడుకరి ఖాతా ఉండాలి. ఇప్పటికే వికీపీడియా ఖాతా ఉంటే లాగిన్ అవచ్చు. లేదా కొత్త ఖాతాను సృష్టించుకోండి. ఈ ఖాతా వాడి ఇతర వికీ ప్రాజెక్టుల్లో తోడ్పడవచ్చు కూడా.

1


**commons.wikimedia.org కు వెళ్ళండి (మీరు లాగిన్ అయినట్టు నిర్ధారించుకోండి) ఎడమ వైపు ఉన్న ఎంపికలలో Upload file అన్న లంకెను క్లిక్ చేయండి.**




Cabo Espichel, Portugal, 2012-08-18, DD 08 / Poco a poco / CC BY-SA 3.0

2

**Next అని ఒక బటన్ కుడి వైపు కింద ఉంటుంది, అది క్లిక్ చేయండి**




## అనుమతించబడే ఫార్మాట్లు

కామన్స్ పేటెంట్లకు కట్టుబడి ఉన్న ఫార్మాట్లను వాడదు. పూర్తి స్వేచ్ఛాయుత ఫార్మాట్లను వాడుతుంది. అవి

ఫోటోలు : .jpg, .jpeg

బొమ్మలు : .svg,.png

చలన ఛాయాచిత్రాలు : .gif

ఆడియో : .ogg (/.oga), .flac


వీడియో : .ogg (/.ogv), .webm

ముద్రించదగ్గ దస్త్రాలు : .pdf

కామన్స్ లో అనుమతి ఉన్న దస్త్రాల ఫార్మాట్లపై మరింత సమాచారం కోసం కామన్స్ వెతుకు పెట్టెలో Commons:File types అని టైప్ చేసి చూడవచ్చు.

3


**మీ కంప్యూటర్ నుండి ఎక్కించాల్సిన దస్త్రాన్ని ఎంచుకోండి**




4


**ఆ దస్త్రం మీ స్వంత కృతా కాదా అన్నది ఎంచుకోండి**


ఒకవేళ దస్త్రం వేరొకరిదైతే రచయిత, దస్త్రాన్ని పొందిన మూలం వివరాలు తెలపండి, ఆపై కాపీరైట్ వివరాలు తెలపండి.



5

**దస్త్రానికి తగిన ఒక వినూత్న పేరును వివరణను ఇవ్వండి, వీటి ఆధారంగా దస్త్రంలో ఉన్న అంశాల సారాంశం పేరు/వివరణ చదవంగానే తెలియాలి. దస్త్ర వివరాలను తెలిపే వర్గాలను ఒకటి లేదా రెండు చేర్చండి.**




## వర్గాలను చేర్చడం:

వికీమీడియా కామన్స్ లో వర్గీకరణ ద్వారా ఒకే రకం దస్త్రాలను క వర్గంగా చేర్చే ప్రత్యేకత ఉంది. ఉదాహరణకి Category:Bonsai లో బోన్సాయ్ మొక్కలకు సంబంధించిన కామన్స్ లో ఉన్న అన్ని దస్త్రాలు ఉంటాయి. దస్త్రం ఎక్కించే సమయంలోనే వర్గాన్ని చేర్చవచ్చు, లేదా ఈ కింద కోడ్ ను దస్త్రాన్ని ఎక్కించాక సవరించి చేర్చవచ్చు.

```
[[Category:Bonsai]]
```


కామన్స్ లో వెతుకుపెట్టె మీరొక పదాన్నిస్తే ఆ పదానికి సంబంధించిన దస్త్రాలను, వర్గాలనూ చూపిస్తుంది. మీ దస్త్రానికి దగ్గరగా ఉన్న దస్త్రాల వర్గాలే మీ దస్త్రానికి వర్గంగా పనికొస్తాయి. దస్త్రాలకు వర్గాలను చేర్చడం తప్పనిసరి కాకపోయినా వర్గం చేర్చడం ద్వారా దస్త్రం యొక్క వినియోగం పెరుగుతుంది. మీ బొమ్మలు ఇతరులకు సులువుగా కనిపిస్తాయి.

6

**మీరు దస్త్రాన్ని ఎక్కించేసాక ఆ దస్త్రాన్ని వివిధ వేదికలలో ఎలా వాడేవచ్చన్న నిబంధనలు మీకు కనిపిస్తాయి.**

మీ దస్త్రపు పేరున్న లంకెపై క్లిక్ చేసి మీ దస్త్రపు అంతర్జాల చిరునామాకు చేరవచ్చు.

మీరు దస్తానికిచ్చిన పేరు, దస్త్రపు ఫార్మాట్ కలిపి దస్త్రపు పేజీ పేరు అవుతాయి.



# వికీపీడియా వ్యాసాలలో దస్త్రాలను పొదగడం

## ఇతర జాలస్థలాలలో దస్త్రాలను వాడొచ్చు!

అయితే అలా వాడేప్పుడు కచ్చితంగా ఆ బొమ్మకి లింక్ ఇవ్వడమో, లేదా కామన్స్ నుండి తీసుకున్న బొమ్మ అనో పేర్కొంటూ, రచయిత పేరు కూడా పేర్కొనాలి. విధిగా లైసెన్స్ వివరాలు తెలపాలి.

ఈ లంకెని క్లిక్ చేసి హెచ్టీఎంఎల్ లో కోడ్ పొందవచ్చు





కామన్స్ కు ఎక్కించాక దస్త్రాలను వ్వికీపీడియాలో వ్యాసాలలో పొందుపరచవచ్చు వికీకోడ్ వ్రాయటం మీకు కష్టమైతే విజువల్ ఎడిటర్ వాడి ఈ పని చెయ్యవచ్చు.

1
**సవరించు అన్న ట్యాబ్ ను నొక్కి అపై మీడియాబటన్ నొక్కండి( ).**

"Bonsai" / Wikipedia contributors / CC BY-SA 3.0


Bonsai IMG 6397 / Dake / CC BY-SA 2.5



2
**కామన్స్ లో మీకు కావాల్సిన బొమ్మను వెతకండి, ఎంచుకోండి**

BonsaiTridentMaple / Peggy Greb, USDA / public domain


All others / Sage Ross / CC BY-SA 3.0



3
**క్యాప్షన్ చేర్చేందుకు బొమ్మపై క్లిక్ చేసి మీడియా ఐకాన్ పై క్లిక్ చెయ్యండి**

4
**బొమ్మను సరయిన స్థానానికి డ్రాగ్ చెయ్యవచ్చు**

5
**పేజీని భద్రపరచండి.**



# వికీకోడ్ వాడి దస్త్రాలను చేర్చడం

విజువల్ ఎడిటర్ తెలుగు వికీలో ఇంకా పూర్తి స్థాయిలో రాలేదు. అప్పటి వరకూ వికీకోడ్ ని వాడి దస్త్రాలను ఎక్కించవచ్చు. ఆ వికీకోడ్ కింద తెలిపిన విధంగా ఉంటుంది.

రెండు స్క్వేర్ బ్రాకెట్లు

పైపులు: దస్త్రంతోపాటు ప్రదర్శనకు సంబంధించిన ఆదేశాలను ఈ పైపు లతో విడదీసి వ్రాస్తాము

**వరుస : కుడి,ఎడమ, మధ్య అన్న మూడు విధాలుగా చేర్చవచ్చు**

**రెండు స్క్వేర్ బ్రాకెట్ల తో కోడ్ ముగుస్తుంది**

```
[[File:John Naka’s Goshin, October 10, 2008.jpg | thumb | 260px | right | The bonsai masterpiece “Goshin” ]]
```


దస్త్రపు పేరు : ఇది దస్త్రం/బొమ్మ/file/image అపై కొలన్(:) బొమ్మపేరు, బొమ్మ ఫార్మాట్ (ఇక్కడ .jpg)

thumb: బొమ్మ గోరంతగా చూపించమని ఈ ఆదేశం చెబుతుంది

**పరిమాణం: ఇది పిక్సెల్(చుక్కల్లో) బొమ్మ పరిమాణాన్ని చెబుతుంది.**


**క్యాప్షన్: ఇది బొమ్మను వివరిస్తుంది, ఆఖరి పైపు తరువాత ఉండేది క్యాప్షన్**

ఎక్కింపు విజార్డ్ లో వచ్చే ఆఖరు పేజీలో కనిపించే కోడ్ ను లేదా Use this file అని ఉన్న లంకెను క్లిక్ చేసి అక్కడ వచ్చిన కోడ్ ను కాపీ చేయటం ద్వారా మనకు కోడ్ వస్తుంది. ఆ కోడ్ ని వ్యాసంలో బొమ్మను ఎక్కడ చేర్చాలనుకుంటున్నామో అక్కడ చేర్చి, క్యాప్షన్ ను తెలుగులోకి మార్చి, ఆకారం, పేజీలో బొమ్మ వచ్చే వరుసను మార్చవచ్చు.




“Washington, D.C./Northeast” / Wikivoyage contributors / CC BY-SA 3.0

చూద్దాం... నేను దస్త్రాన్ని సరిగ్గా ఇక్కడ చేరుస్తాను. కోడ్ ని కాపీ చేసి వ్యాసంలో అతికించి, క్యాప్షన్ చేర్చి, ఆఖరుగా... పేజీని భద్రపరచాలి!



వికీకోడ్ ను చేర్చాక పేజీని భద్రపరచి చూడండి. పాఠ్యంతో పాటుగా బొమ్మ కనిపిస్తుంది. మీరెక్కడో చేర్చాలనుకున్నారో ఆ లైన్ నుండి బొమ్మ మొదలవుతుంది.




John Naka’s Goshin, October 10, 2008 / Sage Ross / CC BY-SA 3.0

Near Northeast map / Peter Fitzgerald / CC BY-SA 3.0

# స్వేచ్ఛా లైసెన్స్ అంటే?

ఒక రచనని తయారు చేసిన వ్యక్తి వద్ద ఆ రచనకు సంబంధిచిన కాపీరైట్లు ఉంటాయి. అనగా నకలు చేసుకునే హక్కులు. ఒక ఒప్పందం ప్రకారం ఏదైనా కంపెనీకో లేదా వారసులకో ఆ హక్కులు ఇవ్వనిదే మరెవ్వరు చట్ట ప్రకారం ఆ రచనను నకలు తీయరాదు. వ్రాతపూర్వకంగా హక్కులు నిర్ణయించబడిన ప్రకారం రచయిత అమ్ముకుంటారన్న విషయం విదితమే. అలానే అనుమతి తీసుకుని అవసరమున్నవారు నకలు తీసుకునే వెసులుబాటు ఉంది. అదే స్వేచ్ఛా లైసెన్స్ ద్వారా రచనలు విడుదల చేసినప్పుడు ఈ అనుమతి ని ముందస్తుగానే రచయిత ప్రపంచానికి అందించినట్టు. ఎవరికో ఎప్పుడో కావాల్సి వస్తే అనుమతి ఇచ్చే బదులు ముందే ఇవ్వటమనమాట!

వికీమీడియా ప్రాజెక్టుల్లో ఉండే స్వేచ్ఛా లైసెన్స్ విశిష్టమైనది, ఇది పూర్తి స్వేచ్ఛను ఇస్తుంది. దీనిని క్రియేటివ్ కామన్స్ ఆట్రిబ్యూషన్ షేర్ అలైక్ (సీసీ-బై-ఎస్ఏ) అంటారు ఈ లైసెన్స్ ప్రకారం :

* వాడుకోవచ్చు, నకలు తీయవచ్చు, పంచుకోవచ్చు
* మార్పులు చేసి, అవి పంచుకోవచ్చు (అదే లైసెన్స్ తో)
* విధిగా రచయిత పేరును పేర్కొనడం

## కాపీరైటు, లైసెన్సుల గురించి సాధారణ అపోహలు

❌ "నేను నా ఫోటోను స్వేచ్ఛా లైసెన్స్ ద్వారా విడుదల చేస్తే కాపీ హక్కులు కోల్పోతాను"

❌ "నకలు హక్కు పొందాక ఆ రచనపై నాకు అన్ని హక్కులు వస్తాయి"

❌ "ఈ కాపీరైటు ఉన్న ఫోటోకు నేను మరో ఫోటో తీసాను, నా ఫోటో పై నాకన్ని హక్కులు ఉన్నాయి."

❌ "కాపీహక్కులున్న ఈ పుస్తకాన్ని నేను స్కాన్ చేసాను, కొన్ని అచ్చుతప్పులు సరిచేసాను కాపీహక్కులు నాకున్నాయి"

ఇక్కడ మూడు సీసీ లైసెన్సుల గురించి తెలుసుకున్నాం, ఇవి కాక మరో రెండు ఎంపికలతో సీసీ ఉంది, అవి డబ్బుకు రచన నకళ్ళు అమ్మడాన్ని నిరోధించడం, మార్పులు చేయడాన్ని నిరోధించడం.

అలాంటి నియమాల వల్ల వికీపీడియా సార్వజనీనత పోతుంది. అందుకని అలా కొంత స్వేచ్ఛను నిరాకరించే లైసెన్సుల్లో ఉన్న రచనలని వికీపీడియాలో ఎక్కించే వీలు లేదు. ఎవరైనా వాడుకుని, మార్చుకుని, అమ్ముకునే హక్కు ఉన్నపుడే స్వేచ్ఛ అందించినట్టు. (షేర్ అలైక్ ద్వారా వికీ రచనలని సొంత పనులకి వాడుకుని బయట ప్రపంచానికి పంచుకోని వారి పనులను అరికట్టవచ్చు.)

**సీసీ-బై-ఎస్ఏ**

ఈ లైసెన్స్ లో కనిపించే మొదటి బొమ్మ ప్రకారం మీ పేరును విధిగా పేర్కొనాలి, రెండవ బొమ్మ ప్రకారం మీ రచనను వాడి రూపొందించే అన్ని రచనలు కూడా ఇదే లైసెన్స్ ప్రకారం విడుదల చెయ్యాలి.

**సీసీ-బై**


ఈ లైసెన్స్ ను క్రియేటివ్ కామన్స్ ఆట్రిబ్యూషన్ లైసెన్స్ అంటారు. ఈ లైసెన్స్ ప్రకారం మీ రచనను విడుదల చేస్తే వాడిన ప్రతి చోటా మీ పేరును విధిగా పేర్కొనాలి, అయితే తద్వారా రూపొందే రచనల లైసెన్స్ పై ఎలాంటి నిబంధన లేదు.

**సీసీ జీరో**

ఈ లైసెన్స్ తో మీ రచనలని పూర్తి సార్వజనీనం చేస్తున్నట్టు ఒప్పుకుంటున్నట్టు. ఈ లైసెన్స్ లో విడుదలయ్యాక ఎలాంటి పేరును పేర్కొనక్కరలేదు, ఆపై రూపొందే ఉపరచనలపై కూడా ఎలాంటి నిబంధనలు లేవు.

# స్వేచ్ఛా లైసెన్స్ గల ఫోటోలు పొందటం

స్వేచ్ఛా లైసెన్స్ గల చిత్రాలనందించే జాలస్థలాలు ఎన్నో ఇవాళ అందుబాటులో ఉన్నాయి. వీటిని కామన్స్ కు ఎక్కించి ఆపై వికీపీడియా వ్యాసాలలో వాడవచ్చు. ఫ్లికర్ అలాంటి వాటిలో మేటైనది. స్వేచ్ఛా లైసెన్స్ తో అందుబాటులో ఉన్న విజ్ఞాన, విద్య సంబంధిత జాలస్థలాలు చాలానే ఉన్నాయి. ది పబ్లిక్ లైబ్రరీ ఆఫ్ సైన్స్ జర్నల్స్ వద్ద ఎన్నో మంచి విద్యా-వైద్య పరమైన చిత్రాలు ఉన్నాయి.
అలాంటి చిత్రాలను కామన్స్ కు ఎక్కించినపుడు "ఈ దస్త్రం నా స్వంత కృతి కాదు" అన్న ఐచ్ఛికాన్ని ఎంపిక చేసుకోండి. విధిగా రచయిత పేరు, పొందిన జాలస్థల చిరునామా, లైసెన్స్ వివరాలు తెలపండి. క్రియేటివ్ కామన్స్ సర్చ్ అనే ఒక జాలస్థలి వాడి కూడా ఇవి వెతకవచ్చును:
search.creativecommons.org




అయితే ఇక్కడ వెతికేప్పుడు : “I want something that I can ...
use for commercial purposes; modify, adapt, or build upon.”
అన్న ఆప్షన్ క్లిక్ చెయ్యండి.

# ఈ కృతి సార్వజనీనమా?

ఒక రచన సార్వజానీనం(పబ్లిక్ డొమెయిన్ లో ఉంది) అంటే అర్థం, ఆ రచన నకలు హక్కులు ఎవరి వద్ద లేవని, లేదా అలాంటి హక్కులు అంతరించిపోయాయని. అలా ఒక రచన ఎలా మారుతుంది అన్న విషయం సులువేం కాదు! దేశాన్ని బట్టి, రచన రకాన్ని బట్టి చట్టాలననుసరించి మారుతూ ఉంటుంది. కొన్ని సందర్భాలలో రచయిత స్వచ్ఛందంగా తన రచనలని సార్వజనీనం చేయవచ్చు కూడా. రచయిత చనిపోయిన అతని వారసులు కొన్ని సందర్భాలలో నకలుహక్కులను వారసత్వంగా స్వీకరించి పాటిస్తారు - అలాంటి సందర్భాలు విశేషం. ఇలా సార్వజనీన రచనలను అవి అమెరికా, ఇంకా సదరు దేశంలో పబ్లిక్ డొమెయిన్ లో ఉంటే వికీమీడియా కామన్స్ లో ఎక్కించవచ్చు. ఇక్కడ కొన్ని అలాంటి నిబంధనలు చూద్దాం :
ఒక రచన ఈ కింద తెలిపిన సందర్భాలలో సార్వజనీనం అవుతుంది :

- అది అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 1923 కి ముందు ప్రచురితమైతే
- ఆ రచన అమెరికా బయట ప్రచురితమై రచయిత చనిపోయి 70 ఏళ్ళు దాటితే
- అది అమెరికా ప్రభుత్వ కృతి అయితే
- రచయిత తనంతట తాను రచనని సార్వజనీనం చేస్తే
- భారతదేశంలో వారసుల అభ్యంతరాలు లేక పోతే రచయిత చనిపోయి 60 ఏళ్ళు దాటితే

మరిన్ని వివరాల కోసం కామన్స్ లో Help:Public domain వద్ద మరిన్ని వివరాలు పొందగలరు.

# శుభాకాంక్షలు!

## ఇప్పటికే కామన్స్ లో ఉన్న బొమ్మలను వాడటం

మీరు కామన్స్ లో బొమ్మలను దింపుకొని ఆపై వాటిని కత్తిరించడమో, రెండు బొమ్మలని కలిపి ఒక బొమ్మగా మార్చడమో చేయవచ్చు. అలా మార్చిన బొమ్మలను అసలు బొమ్మల వివరాలు తెలుపుతూ కామన్స్ కు తిరిగి ఎక్కించవచ్చు.

## పబ్లిక్ డొమెయిన్ గురించిన అపోహలు

✗ "కాపీరైటు హక్కుల వివరాలు విడిగా తెలపకపోతే ఆ రచన సార్వజనీనం"

✗ "ఇంటర్నెట్ రానప్పుడు రూపొందించిన రచనలన్నీ పబ్లిక్ డొమెయిన్ లో ఉన్నవే!"

✗ "రచయిత చనిపోయాడు కనుక కాపీహక్కులు పోయాయి"

✗ "ఉచితంగా చూడగలిగేవన్నీ సార్వజనీనం"

✗ "రచయిత వీలునామా లో తెలపకపోయినా రచయిత వారసులకి కాపీహక్కులు సంక్రమిస్తాయి"

✗ "ఈ వీడియో పబ్లిక్ లో తీయబడింది, అందుకని ఇది పబ్లిక్ డొమెయిన్ లో ఉంది"

# శబ్దావళి

## నకలు హక్కు

సృజనాత్మక రచన ఏదైనా సరే, దానిని నకలు తీసి, వాడుకొనే హక్కు కేవలం సదరు రచయిత వద్దే ఉంటుంది. అప్రమేయంగా రచన జరిగిన మరుక్షణం నుండి ఇది అమలవుతుంది.

## నకలు హక్కు లైసెన్స్

రచయిత ద్వారా వ్రాత పూర్వకంగా అతని రచనని ఇతరులు నకలు తీసుకునేలా అంగీకరిస్తూ వ్రాసి ఇచ్చే అనుమతి పత్రం.

## క్రియేటివ్ కామన్స్

జనాలకు వారి రచనలను స్వేచ్ఛగా పంచుకునేందుకు వీలైన లైసెన్స్ లను తయారు చేసి ఇచ్చే లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థ. ఈ లైసెన్సుల్లో ఆట్రిబ్యూషన్ మరియు ఆట్రిబ్యూషన్ షేర్ అలైక్ లను వికీమీడియా ప్రాజెక్టులు అనుమతిస్తాయి. "అమ్ముకునే వీలు లేని" "మార్పును సమర్థించని" ఇతర లైసెన్సులు క్రియేటివ్ కామన్స్ లేదా సీసీలో భాగమే అయితే ఇవి వికీమీడియా కామన్స్ లో అనుమతించబడవు. ఇవి వాడటం వలన కొన్ని హక్కులు కోల్పోవడమే ఇందుకు కారణం.

## స్వేచ్ఛా లైసెన్స్

జనసామాన్యానికి ఉపయోగపడే నకలు హక్కు లైసెన్స్. ఇది వాడటం ద్వారా, రచనలు అప్రమేయంగా నకలు తీసుకుని, మార్పు చేసుకుని మెరుగుపరిచి, పంచుకొని, అమ్ముకొనే హక్కులు ఇస్తుంది.
అందరికీ తెలిసిన స్వేచ్ఛా లైసెన్సులు క్రియేటివ్ కామన్స్ కాగా ది ఫ్రీ ఆర్ట్ లైసెన్స్, గ్నూ ఫ్రీ డాక్యుమెంటేషన్ లైసెన్స్(GFDL) మరికొన్ని.
మరిన్ని వివరాల కోసం freedomdefned.org జాలస్థలాన్ని చూడండి.

## సార్వజనీనం

సార్వజనీనం లేదా పబ్లిక్ డొమెయిన్ లో ఉన్న రచనలకు ఎలాంటి నకలు హక్కులు ఉండవు.
కొన్ని మినహాయింపులు వదిలి వేస్తే నకలు హక్కులు కోల్పోయాక ఏ రచనైనా సార్వజనీనమవుతుంది.
భారతదేశంలో రచన ప్రచురించిన తేదీకి 60 ఏళ్ళ తరువాత, రచయిత చనిపోయిన 60 ఏళ్ళకు సార్వజనీనం అవుతుంది.

## వికీమీడియా ఫౌండేషన్

వికీమీడియా కామన్స్, వికీపీడియా లాంటి విద్య, విజ్ఞానానికి సంబంధించిన ప్రాజెక్టులు నడిపే లాభాపేక్ష లేని సంస్థ. వికీమీడియా ఫౌండేషన్ శాన్ ఫ్రాన్సిస్కో, కాలిఫోర్నియా వద్ద స్థాపితమై ఉంది.
ఈ సంస్థ లక్ష్యం "ప్రజలను స్వేచ్ఛా లైసెన్స్ లేదా సార్వజనీనత ద్వారా విజ్ఞానాన్ని పంచేందుకు బలోపేతం చేసి వారి ద్వారా సమస్త మానవ విజ్ఞానాన్ని అందరికీ స్వేచ్ఛగా అందుబాటులోకి తేవడం."

## సెంటర్ ఫర్ ఇంటర్నెట్ అండ్ సొసైటీ

బెంగుళూరు కేంద్రంగా పని చేస్తున్న లాభాపేక్షలేని సంస్థ. ఈ సంస్థ అంతర్జాలం-సమాజం ఎక్కడెక్కడ పరస్పరం కలుస్తాయో, ఆ అంశాలలో పని చేస్తుంది. ఇంటర్నెట్ గవర్నెన్స్, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, పర్వేజివ్ టెక్నాలజీస్ లాంటి అంశాలపై పని చేస్తుంది. వికీమీడియా ఫౌండేషన్ ద్వారా భారతీయ భాషలలో వికీపీడియా సోదర ప్రాజెక్టులను అభివృద్ధి చేసేందుకు "ఆక్సెస్ టు నాలెజ్" అనే కార్యక్రమాన్ని నడుపుతోంది.

**ఈ చేపుస్తకంలో వాడిన అన్ని బొమ్మలు విడిగా చెప్పనిదే సీసీ-బై-ఎస్ఏ ద్వారా లభ్యం. విషయపాఠ్యం కూడా అదే లైసెన్స్ కింద లభ్యం(http://en.wikipedia.org /wiki/Wikipedia:CC-BY-SA). ప్రస్తుతం చెల్లుబాటులో ఉన్న అతి కొత్తదైన, 4.0 లేదా ఆపై రూపాంతరంలో లభ్యం.**

**The trademarks and logos of the Wikimedia Foundation and any other organization are not included under the terms of this Creative Commons license. Wikimedia Foundation, Wikipedia, Wikimedia Commons, MediaWiki, Wiktionary, Wikibooks, Wikidata, Wikisource, Wikinews, Wikiquote, Wikiversity, Wikivoyage, Wikispecies, and Meta-Wiki are pending trademark registration or are registered trademarks of Wikimedia Foundation.**
**For more information, please see our Trademark Policy page, http://wikimediafoundation.org/wiki/Trademark_Policy.**
**For other questions about our licensing terms or trademark policy, please email legal@wikimedia.org**

Text by Wikimedia Foundation and Wikimedia Commons contributors
Puzzly and illustrations by Michael Bartalos
Design format by David Peters, Exbrook SF
తెలుగు అనువాదం : రహ్మానుద్దీన్